

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

బుధవారం 01, అక్టోబర్ 2025 పేజీలు - 8


## జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలను ఆశామాసిగా తీసుకోవద్దు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులతో ఆమె సమావేశమయ్యారు. మిగతా 3లో

### ఎలాంటి తప్పులు దొరలకుండా

## జడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

ఎలాంటి తప్పులు దొర్లకుండా జడ్పిటిసి, ఎంపీటిసి, గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్‌లో ఉన్న ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రెసిడింగ్ అధికారులకు ఏర్పాటుచేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పిఓ హాండ్ బుక్‌ను క్షుణ్ణంగా చదవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని, అలాగే ఎన్నికల కమిషన్ అనుమతించిన వారిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలన్ని ఉండాలని, ప్రత్యేకించి ఓటింగ్ కంపార్ట్‌మెంట్ పూర్తిగా లైటింగ్ ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ సామాగ్రి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేకించి చెక్ లిస్టులను ఏర్పాటు చేసుకొని చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్‌ను సరిపోల్చుకోవాలని చెప్పారు. పోలింగ్‌కు సంబంధించిన సామాగ్రి పోలింగ్ పూర్తయ్యే వరకు జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులందరు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని, లేనట్లయితే ఎన్నికల నియమ, నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ అధికారి, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ దే విజయం

### మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రానున్న స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ దే విజయం అని మాజీ ప్రభుత్వం గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మండలం శారాజిపేటకు చెందిన పలువురు నాయకులు మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో 200 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ప్రజలు రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విసి గి పోయారని ఎప్పుడెప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి రాష్ట్రంలో వస్తుందని ఎదురు చూస్తున్నారని అన్నారు. స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పి టిసి, సర్పంచ్ తదితరని స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆలేరు మండలంలోని గ్రామానికి చెందిన పలువురు నాయకులు కార్య కర్తలు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన కీలక నాయకులు అదే విధంగా మాజీ ఆలేరు మండల వైసీపీ బంజారాపు రవి గౌడ్, మాజీ సర్పంచ్ బంజారా రజిని, రేణుక, నిరోషా, వెంకటేశం, స్వామి గణేష్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్ పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గంగుల కమలాకర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలు

### - జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

### - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ జిల్లా బ్యూరో**

విజయదశమి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయదశమి అందరికీ అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని జిల్లా యస్.పి శరత్ చంద్ర పవర్ ఆకాంక్షించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో యస్.పి ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎం.టి. విభాగం వద్ద వాహనాల పూజ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, యస్బి సిఐ రాము, 2టౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్ఐ సంతోష్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాబతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సతీష్ మ్యూజిక్ అకాడమి బృందం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం రాత్రి నిర్వహించిన తెలంగాణ మహా బతుకమ్మ వేడుకల్లో మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమి బృందం మహిళా డప్పుల బృందం పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ మట్టి క ళారూపం అయిన డప్పుల బృందానికి అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి సతీష్ మ్యూజిక్ అకాడమి అధ్యక్షులు అమరవరపు సతీష్ తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతికశాఖ డైరక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, అందె మ్యూజిక్ అకాడమి డైరక్టర్ అందె భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కల్పనా, స్వరూప, నాగమణి, భువనేశ్వరీ, చంద్రకళ, వీరబాబు, శోభన్, వెంకటమ్మ, సుగుణ, నాగమణి, కుమారి, సంధ్య, రమణ, గాయత్రి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

# డివైడర్‌ను ఢీకొట్టిన కారు ఒక యువకుడు మృతి

## – మరో ఇద్దరు యువకులకు గాయాలు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః అతివేగంగా వెళ్తున్న కారు ఢివైడర్‌ను కొట్టిపల్టీ కొట్టిన ప్రమాదంలో ఒక యువకుడు మృతిచెందగా మరో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం తెల్లవారుజామున పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన నిమ్మ తోట తనుజ్‌కుమార్‌తో పాటు అతని స్నేహితులైన షేక్ నహీం, మాసిబోయిన నరహరి, తోము లోకేష్‌లు ఫోటో గరిడేపల్లిలో ఈవెంట్ గురించి ఈ నెల 29వ తేదీన రాత్రి 11 గంటల సమయంలో ఏపి 05ఎఫ్ఏ 0299 గల కారులో వచ్చి ఈవెంట్ గురించి మాట్లాడుకున్న అనంతరం మంచినీళ్ల కోసం నేరేడుచర్లకు మంగళవారం తెల్లవారుజామున 3:15 గంటలకు రాగా అప్పుడే దాకాణం తీస్తున్న ఒక టీస్టాల్ వద్ద ఆగి లోకేష్ఉ కారు నుండి దింపి షాపు తీసిన తరువాత మంచినీళ్లు తీసుకో కారు యూటర్న్ చేసుకోని వస్తానని చెప్పిన తనుజ్‌కుమార్ కారు నపుడుపుకుంటు యూటర్న్ గురించి మిర్యాలగూడవైపు వెళ్తూ హెచ్‌పి పెట్రోల్ బంక్‌వద్దకు రాగానే కారును అతివేగంగా నడపటంతో కారు అదుపుతప్పి డివైడర్‌ను కొట్టి పల్టీ కొట్టడంతో తనూజ్‌కుమార్ తలకు, ఇతర చోట్ల తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే చనిపోగా కారు ఉన్న నహీం, నరహరిలకు గాయాలు కాగా, మృతుడితో పాటు గాయాలపాలైన వారిని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని అన్న నిమ్మతోట తరుణ్‌గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

# ఎస్‌బిఐ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీసేవ కార్యక్రమం

గుండాల, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని నూనెగూడెం గ్రామంలో ఎస్‌బిఐ ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్ సుద్దాల స్వానిత ఆదేశాల మేరకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ గ్రామస్తుల సహకారంతో స్వచ్ఛత హీసేవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్‌బిఐ ద్వారా ప్రజల వద్దకు వెళ్లి సేవలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, బ్యాంకు సిబ్బంది నవీన్, గంగాధర్, రాజమల్లు, గిరిబాబు, పాల్గొన్నారు.




# గుండెపోటుతో ముగ్గురు మహిళలు మృతి



మోటకొండూర్, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలో బతుకమ్మ పండుగ రోజు విషాదం నెలకొంది. మూడు గంటల వ్యవధిలో ముగ్గురు మహిళలు గుండెపోటుతో మృతి చెందారు. మొదట బోట్ల సాయమ్మ (58) హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె బంధువు జనగాం పెంటమ్మ (56) ఆసుపత్రికి తరలించే క్రమంలో కుప్పకూలి చనిపోయింది. అదే రాత్రి కొల్లూరు పోచమ్మ (57) గుండెపోటుతో మృతి చెందారు. ఒకే కులానికి చెందిన ఈ ముగ్గురి వరుస మరణాలు గ్రామంలో కలకలం రేపాయి. కుటుంబాలను పరామర్శించేందుకు గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

# గిన్నిస్ బుక్‌లోకి తెలంగాణ బతుకమ్మ





చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త డా. ఏనుగు నరసింహా రెడ్డి బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 29 న హైదరాబాదులో తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్, తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భారతదేశం మొత్తంలోనే ఎత్తయిన బతుకమ్మ రూపకల్పన చేయించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించి ధ్రువీకరణ పత్రం పొందారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే తెలంగాణ బతుకమ్మకు గొప్ప స్థానం కల్పించినందుకు చిట్యాల ప్రాంతం గర్వపడుతుందని డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డికి ఈ సందర్భంగా కవులు, రచయితలైన సృజన సాహితీ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్, డా. సాగర్ల సత్తయ్య, ప్రమోద సాహితి అధ్యక్ష కార్యదర్శులు కందిమల్ల కృష్ణారెడ్డి, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్, గేయ రచయిత పగిడిపాటి నరసింహ, కవులు ఎల్లోజు బ్రహ్మచారి, రామ్ రెడ్డి తోకల జంగారెడ్డి అభినందనలు తెలిపారు.

# గుర్రంపోడ్ ఎంపిటీసీగా కమతం జగదీశ్ రెడ్డి



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయడంతో గుర్రంపోడ్ ఎంపీటీసీ స్థానం జనరల్ మహిళకు రిసర్వ్ కావ డంతో అధికార పార్టీ నుండి మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కమతం జగదీశ్ రెడ్డి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు.జానారెడ్డి కుటుంబానికి దగ్గరగా ఉండడం, నిత్యం ప్రజలతో మమేకమై ఉండడం,పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారం లేని సమయంలో పార్టీని నమ్ముకొని ప్రజల పక్షాన నిలబడడం ఆయనకు కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు. బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిం చిన నేపథ్యంలో జనరల్ స్థానాల్లో జనరల్ అభ్యర్థులనే భరిలో దింపే ఆలోచన అధికార పార్టీ చేస్తున్నట్లు సమాచారం. యూత్ కాంగ్రెస్‌కి స్థానిక ఎన్నికల్లో 15 శాతం సీట్లు కేటాయించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎంపిటీసీ అభ్యర్థిగా కమతం జగదీశ్ రెడ్డికి టికెట్ దాదాపు ఖరారు ఐనట్టుగా తెలుస్తుంది.

# ఫ్యానుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం చామ్లెడ్ గ్రామంలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు ఆవుల నరేష్ (28) వాళ్ళ ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని చనిపోవడం జరిగింది. ప్రాథమిక విచారణలో అతని మరణానికి కారణం కుటుంబ సమస్యలు అని తెలిసింది. ఇంకా ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ తెలిపారు.

# ఉద్యోగ విరమణ సహజం



నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మైనం రామచంద్రయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. ఉద్యోగ విరమణ పొందిన వారు సమాజ సేవలో ముందుండాలని అన్నారు. అనంతరం రామచంద్రయ్య వరలక్ష్మి దంపతులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వంశీరాజ్, సర్వేయర్ శైలజ, ఆర్ఐ హసన్ మహమ్మద్, శీరగాని సందీప్, జటంగి సందీప్, జిపిఓలు హుస్సేన్, నరసింహారావు, అనిల్, యూసుఫ్, రాములు, సురేఖ, సరిత, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

# స్వయంసేవక సంఘం వంద సంవత్సరాలు పూర్తి

హాలియా, మేజర్‌న్యూస్ : రాష్ట్రీయ స్వయంసేవక సంఘం 100 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా హాలియాలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్ యందు విజయదశమి ఉత్సవాలు ఆయుధ పూజ, అమ్మవారి పూజ జరిగినది. ఈ ఉత్సవంలో స్వయం సేవకులు ఆర్ఎస్ఎస్ (గణవేష్) యూనిఫామ్ ధరించి పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ నల్లగొండ ఆంజనేయులు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల కాలంలో దేశంలో1,50,000 సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని యువకులలో దేశంపట్లభక్తిని నింపుతూ స్వ అభిమానంతో కూడిన సమాజ నిర్మాణానికి నిత్యం నిత్య శాఖ ద్వారా పనిచేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వచ్చిన నల్లగొండ విభాగ్ ప్రచారక్ కాశం సత్యనారాయణ ఆర్ఎస్ఎస్ వ్యక్తి నిర్మాణ కార్యం చేస్తుందని స్వయం సేవకులు సమాజ మార్పు కోసం పనిచేస్తున్నారు, 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో సంగం సమాజంలో మార్పు కోసం 5 విషయాలపై దృష్టి పెట్టి (పంచ పరివర్తన్) పనిచేస్తున్నారు, కుటుంబ విలువలు సామాజిక సమరసత, స్వదేశీ, పర్యావరణం, పౌర విధులగు ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తుందని అన్నారు. అస్పృశ్యతతో సమాజం ప్లాస్టిక్ రహిత, దేశీయ ఉత్పత్తుల వాడకం రాజ్య విలువల కోసం పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ విభాగ్ సంఘ చాలాక్, గార్లపాటి వెంకటయ్య, విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంతం ఉపాధ్యక్షులు మేడిపల్లి మోహన్ రావు, బందిలి పెద్ద సైదులు, చీదల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

## కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు



కోదాడ, మేజర్‌న్యూస్ : స్థానిక ఎన్నికల గంట మోగిన సందర్భంగా కోదాడ మండల బి.ఆర్.ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం మంగళవారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో జరిగింది. ఈ సందర్భంగామాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కొత్త ఎన్నికల్లో ఇచ్చిన మోసపూరిత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోస గించిన విధానాన్ని గ్రామాలలో ఇంటింటికి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని అన్నారు. ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను నట్టేట ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, మహిళలను, నిరుద్యోగులను, సబ్బండ వర్గాలను మోసం చేసిందన్నారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో ఆభర్థులను ఎన్నుకోవాలని అన్నారు. గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులు పోటీ చేయకుండా భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారి బెదిరింపులకు భయపడొద్దని అండగా ఉంటానని అన్నారు. రాబోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ సర్పంచులు గడుపూడి శ్రీకాంత్, దొంగల లక్ష్మి నారాయణ, పొట్టా విజయ్ కిరణ్,మాజీ ముత్తవరపు రమేష్,మాజీ ఎంపీటీసీ గంటా శ్రీనివాస్, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

***ఆలేరు :*** తెలంగాణ రాష్ట్రంలో "మళ్లీ సారే కావాలి" నినాదం వేడెక్కుతోంది. రాష్ట్ర





ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తిరిగి బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి తీసుకురావాలని పెద్ద ఎత్తున వలసలు మొదలుపెట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామంలో మంగళవారం జరిగిన భారీ కార్యక్రమం ఇందుకు నిదర్శనంగా నిలిచింది. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానం కలిగిన 200 మంది ఒకే వేదికపై బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకుని అధికార పార్టీకి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై కొత్తగా చేరిన వారికి ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ పాలనపై విసుగుతో బీఆర్ఎస్ వైపు వలసలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డి పాలనపై విసుగుతో ఉన్నారు.వాగ్దానాలు చేసి అమలు చేయడంలో విఫలమయ్యారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఆగిపోయింది. ప్రజలకు సంక్షేమ పథకాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు పెద్దఎత్తున బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారు. మళ్లీ తెలంగాణకు గౌరవం తీసుకురాగలిగేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని పేర్కొన్నారు.అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని, బీఆర్ఎస్ అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. కీలక నాయకులతో బరిలో బీఆర్ఎస్ బలపాటు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రవి,మాజీ సర్పంచ్ రజిని, నాయకులు రేణుక, నిరోషా, స్వామి, గణేష్, అంజయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. వీరితో పాటు గ్రామంలోని 200 మంది కార్యకర్తలు కూడా కండువాలు కప్పుకుని పార్టీకి బలం చేకూర్చారు. ఈ సందర్భంగా జరిగిన భారీ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, మండల సెక్రటరీ జనరల్ రచ్చ రామనర్సయ్య,మాజీ ఏఎంసీ చైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రచ్చ కావ్యశ్రీ, మాజీ ఉపసర్పంచ్ కాంతి మహేందర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్, సిద్దేశ్వర్,రవి, బాలయ్య, కుమార్ తదితరులు పాల్గొని సభను ఉత్సాహభరితంగా మార్చారు.ఈ సందర్భంగా నాయకులు సమిష్టిగా మాట్లాడుతూ ప్రజల అభిలాష మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలన్నదే. తెలంగాణ రాష్ట్రంలో గౌరవం నిలిపేది,ప్రజలకు అభివృద్ధి-సంక్షేమాలు అందించేది కేవలం బీఆర్ఎస్ మాత్రమే.కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళ్లిపోతోంది.రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుందని భావించారు.

***మిర్యాలగూడ టౌన్ :*** మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ



ములో దామరచర్ల మండల పార్టీ కమిటి ఆధ్వర్యములో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశము నిర్వహించారు. ఈ సమావేశానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై దామరచర్ల మండల, గ్రామ కమిటి కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మన బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, విభేదాలను పక్కన పెట్టి సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ తెలిపారు. ఇందుకోసం కార్యకర్తలంతా సమష్టిగా ముందుకెళ్లాల్సిన అవసరముంది స్థానిక సంస్థల ఎన్నికలను నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని, రాత్రిబవంళ్లు కష్టపడి పనిచేస్తేనే మన లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మన పార్టీ గెలువకుండా కార్యకర్తలను ఇబ్బంది పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులకు గురిచేసే అవకాశమున్నదని పేర్కొన్నారు.మనమంతా ధైర్యంగా ముందుకెళ్లి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకోవల్సిన అవసరం ఉందని తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబెట్టాలని సూచించారులి.తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి తప్పుచేశామని ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నార.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు. ముఖ్యంగా రైతులు యూరియా కోసం అల్లాడుతున్నారని ఒక్క యూరియా బస్తా కోసం రోజుల తరబడి సహకార సంఘాల ఎదుట నిలబడుతున్నారని పేర్కొన్నారు.పింఛన్లు పెంచలేదని, రుణమాఫీ చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదన్నారు. కోర్టు ఆదేశాలతోనే ఎన్నికల నిర్వహణకు ముందుకొచ్చిందని, ఈ ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని, పంతాలకు వెళ్లకుండా పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అన్నారు. కార్యక్రమములో దుర్గంపూడి నారాయణ రెడ్డి, బైరం సంపత్, ఎండి.యూసుఫ్, అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, లావూరి మేగ్యా నాయక్, కటికం సైదులు రెడ్డి, దారగాని వెంకటేశ్వర్లు, సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, కొండారపు బ్రదర్స్, కొనకంచి సత్యనారాయణ,ధనావత్ ప్రకాష్ నాయక్, కొత్తపేట తండ శ్రీను నాయక్, రాయికింది సైదులు, గుగులోతు వీరబాబు, రాంసింగ్ నాయక్, సచిన్ నాయక్, లావూరి శ్రీను నాయక్, కేతావత్ రవి నాయక్, రవీందర్ నాయక్, కిషన్ నాయక్, బాల శంకర్, గుగులోతు సైదా నాయక్, కట్టెబోయిన నాగరాజు, ధనావత్ వీర నాయక్, తిమ్మాపూర్ రమేష్ నాయక్, సత్యనారాయణ, డశ్రు నాయక్, మాతృ నాయక్, అజ్మీర లింగా నాయక్, ఆడోతు లింగా నాయక్, గోపాల్ రావు, ధీరావత్ పాచు నాయక్, రమావాత్ సైదు నాయక్, కోర్రపిడత లింగా రాజు, రమావాత్ వినోద్ నాయక్, ధీరావత్ రవి నాయక్, దారాగని సురేష్, బాష్య నాయక్, బాల నాయక్ తదితరులు ఉన్నారు..

# జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలను ఆశామాసిగా తీసుకోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల నిర్వహణ విధులకు నియమించబడిన ఉద్యోగుల పూర్తి డేటాను తక్షణమే సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి, మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి డిఈఓ బిక్షపతిని ఆదేశించారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సవ్యంగా నిర్వహించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వవద్దని ఆమె ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు, శాఖల ద్వారా నిర్వహించే ఇతర పనులను సైతం ఎలాంటి జాప్యం లేకుండా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా నోడల్ అధికారుల వారిగా వారు చేయవలసిన విధుల పై సన్నద్ధతను, కార్యచరణ ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ గ్రామ పంచాయతీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు వారి విధులకు సంబంధించి చెక్ లిస్ట్‌ను రూపొందించుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించి అన్ని కేటగిరీలలో పూర్తి వివరాలతో డేటాను వెంటనే సమర్పించాలని, 20 శాతం ఉద్యోగులు రిజర్వ్‌లో ఉండేలా చూడాలని, పోలింగ్ పర్సనల్ కు సంబంధించిన అంశాలన్నీ ముందే చూసుకోవాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ, ఏపిఓలు అందరికీ శిక్షణ ఇవ్వాలని, ఎన్నికల సామాగ్రిని సామాగ్రి నోడల్ అధికారి ముందే తనిఖీ చేసుకోవాలని, నామినేషన్లకు సంబంధించిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతుల కల్పన, కౌంటింగ్ ఏర్పాట్లు, కౌంటింగ్ సిబ్బంది నియామకం వంటి వాటిపై సంబంధిత నోడల్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జెడ్ పిసిఈఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ప్రమాదంలో చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబాలకు

# 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

### గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రమాదంలో చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి అని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్ లోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని మండిపడ్డారు. వృత్తి పనిపై ఆధారపడి జీవిస్తున్న వృత్తిదారులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనకబాటుకు గురవడమే కాకుండా మన భవిష్యత్ తరాలకు అందాల్సిన విద్య, వైద్యంలో వెనకబడి పోతున్నారని అన్నారు. వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారికి వృత్తి కూడా మన నుండి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయి తెలిపారు. గొర్రెల మేకల పెంపకం దారులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే మన వృత్తికి రక్షణ కల్పించాలి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి అని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ రెండు లక్షలతో గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. డీడీలు గట్టి పెండింగ్‌లో ఉన్నటువంటి గొర్రెల పెంపకం దారులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, గొల్ల కురుమ డోలు దెబ్బ రాష్ట్ర నాయకులు మాలిగా యాదయ్య, జిల్లా నాయకులు నెల్లికంటి రాఘవేంద్ర, ధనంజయ్, శివర్ల సత్తయ్య, ముక్కామల యాదయ్య నెల్లికంటి నరసింహ, మర్రి రామలింగయ్య, మెట్టు నరసింహ, కంపే నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామంలో సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను గ్రామ మహిళలు, బాలికలు అందంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకువచ్చారు. సంప్రదాయ బతుకమ్మ పాటలతో గ్రామ్ కూడలి కనకదుర్గమ్మ దేవాలయం ప్రాంగణం సందడిగా మారింది. సాంప్రదాయ వేషధారణలో మహిళలు, యువతులు పాల్గొనగా చిన్నారులు కూడా ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనవాయితీ ప్రకారం సద్దుల బతుకమ్మను నేరటోనిగూడెం వెళ్ళే దారిలో బండ వద్ద నిమజ్జనం చేసి పండుగ కార్యక్రమాలను ముగించారు.

**ఆలేరు :** ఆలేరు మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలన్నీ సోమవారం సద్దుల





బతుకమ్మ వేడుకలతో సందడిగా మారాయి. తెల్లవారుజాము నుంచే మహిళలు పూలతో బతుకమ్మలను పేర్చి, శోభాయమానంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ తీరక్క పూలు, గుమ్మడి, చామంతి,గన్నేరు,మర్రి పువ్వులతో అలంకరించడంతో పండుగ వాతావరణం మరింత అందంగా మారింది. మహిళలు వాడవాడల బతుకమ్మలు పేర్చి, సంప్రదాయ గీతాలు పాడుతూ చీరలు కట్టుకుని రంగురంగుల బట్టలతో ఆడిపాడుతూ ఉత్సాహంగా బతుకమ్మ చుట్టూ నర్తించారు."బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలా" అంటూ సమూహాలుగా కలసి ఆడుకోవడంతో వాతావరణం పూల పరిమళాలతో పాటల సవ్వడులతో మారుమ్రోగింది. స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, గ్రామ పెద్దలు కూడా ఈ సంబరాల్లో పాల్గొని మహిళలను ప్రోత్సహించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా అనేక సంఘాలు, యువజన సంఘాలు పూల పంపిణీ చేసి, వాయనాలు అందించారు. మహిళల సమూహ నృత్యాలు, పాటలు చూసి చిన్నారులు, యువత కూడా ఆనందంగా పాల్గొన్నారు.

# కోలాటం కర్రలు అందజేసిన మంజుల

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జాల మంజుల సైదులు యాదవ్ పాల్గొని ఆడబిడ్డలందరికి సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ బతుకమ్మ తల్లి ఆశీర్వాదాలతో సుఖ సంతోషాలు మీ జీవితంలో నిండాలన్నారు. అనంతరం బతుకమ్మ ఆడే వారికి కోలాటం కర్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు పాల్గొన్నారు.



### స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

## బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్



దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల మండల కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు టైగర్ ఆర్.కృష్ణయ్య గత 50 సంవత్సరాల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అనుగుణంగా రాహుల్ గాంధీ ఆశయం, ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణబద్ధుడై ఉంటే దామరచర్ల మండల ఎంపీడీవో, బీసీ రిజర్వేషన్ల విషయంలో పారదర్శకంగా వ్యవహరించకుండా బీసీలకు అన్యాయం జరిగే విధంగా దామరచర్ల మండలంలో మొత్తం 35 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 100% ఎస్టి జనాభా మేరకు నాలుగు గ్రామపంచాయతీలు కేటాయించగా మిగిలిన 31 గ్రామపంచాయతీలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకారం సుమారు 13 నుంచి 14 గ్రామ పంచాయతీలు బీసీలకు కేటాయించాలి కానీ బీసీలకు 11 గ్రామపంచాయతీలు మాత్రమే రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. కేటాయించిన 11 గ్రామపంచాయతీలలో ఏడు గ్రామపంచాయతీలు బండావత్ తండా, మాన్ తండ, జైత్రం తండా, గొనియ తండా, తూర్పు తండా, బాలాజీ నగర్ తండా, నూనావత్ తండా లలో బిసి ఓటర్లు ఒక్కరు కూడా లేనటువంటి ఈ తండాలలో బీసీలకు రిజర్వేషన్ కేటాయించి బీసీలకు అన్యాయం చేశారు. మిగిలిన కేవలం నాలుగు గ్రామపంచాయతీలు మాత్రమే బీసీలకు రిజర్వేషన్ కేటాయించి 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా దామరచర్ల మండల అధికారులు కుట్రపన్నారు. ఇట్టి విషయంపై దామరచర్ల ఎంపీడీవోని మీరు ఇట్టి రిజర్వేషన్లపై మరియు పాపులేషన్ పై ఉన్నతాధికారులకు ఏదైతే నివేదిక ఇచ్చినారు అట్టి నివేదిక కాపీ ఒకటి మాకు ఇవ్వండి అంటే ఇవ్వకూడదు గెజిట్ రాలేదు గెజిట్ వచ్చే వరకు మేము ఎవరికీ ఇవ్వకూడదని చెపుతున్నారు. కానీ గెజిటు రానప్పుడు మహిళా రిజర్వేషన్ పై ఏ విధంగా లాటరీ తీసినారు అని మేము ఈ సందర్భంగా ఎంపీడీవో గారిని ప్రశ్నిస్తున్నాం. అంతేకాకుండా దామరచర్ల మండలంలో బీసీ జనాభా అధికంగా ఉన్నటువంటి వీర్లపాలెం, తాళ్ల వీరప్ప గూడెం, వాడపల్లి గ్రామపంచాయతీలు రొటేషన్ ప్రకారం చూసుకున్నా కూడా గత 20 సంవత్సరాలుగా అక్కడ బీసీ రిజర్వేషన్ కాలేదు మరియు బీసీ పాపులేషన్ అధికంగా ఉంది మరి అక్కడ బీసీలకు రిజర్వేషన్ కేటాయించకుండా కేవలం బీసీ జనాభా ఒక్కరు కూడా లేని చోట తండాలలో బీసీలకు రిజర్వేషన్ ప్రకటించి బీసీలను రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను కావాలని కుట్రపూరితంగా అధికారులు ఏ నాయకుని మాటలు విని మార్చినారో ఇప్పటికైనా దామరచర్ల మండల ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు, అవసరమైతే ఆ నాయకునికి త్వరలోనే బీసీల అందరం తగిన రీతిలో బుద్ధి చెప్తామని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం లోని మాడుగుల పల్లి మండలంలో మొత్తం 28 గ్రామపంచాయతీలు ఉండగా బీసీలకు 42 శాతం ప్రకారము 12 గ్రామ పంచాయతీలు రిజర్వేషన్ కేటాయించారు మరి దామరచర్ల గ్రామపంచాయతీలో 31 గ్రామపంచాయతీలలో కనీసం 13 నుంచి 14 గ్రామపంచాయతీలను బీసీలకు 42 శాతం ప్రకారం కేటాయించాలి కానీ అధికారులు కుట్రపల్లి మాడుగుల పల్లి మండలంలో ఒక న్యాయం దామరచర్ల మండలంలో ఇంకొక న్యాయం చేశారని ఆరోపించారు.దామరచర్ల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అక్రమంగా కుట్రపూరితంగా మార్చిన అధికారులపై త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ గారిని మరియు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గారిని కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు ఎర్ర మాద కుమార్, పిల్లి రమేష్, జానపాటి సతీష్, బైరం శ్రీను అలియాస్ ముత్తు, శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పండగ పూట పస్తులేనా అంటున్న మిషన్ భగీరథ కార్మికులు

## ఐదు నెలల నుండి వేతనాలు రాకపోవడంతో మిషన్ భగీరథ కార్మికుల అవస్థలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : చిల్పకుంట్ల మిషన్ భగీరథ ప్లాంట్‌లో పనిచేస్తున్న వర్కర్స్ గత ఐదు నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడంతో దసరా పండగ దగ్గరికి రావడంతో కార్మికుల్లో భయాందోళనకు గురవుతూ పండగ పూట పస్తులు ఉండటమేనా అంటూ ఆవేదన చెందుతూ మంగళవారం మిషన్ భగీరథ ప్లాంట్ ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) అధ్యక్ష కార్యదర్శులు ఎల్.రమేష్, బత్తుల హరికృష్ణలు పాల్గొని మాట్లాడుతూ గత 5 నెలల వేతనాలు చెల్లించాలని యాజమాన్యానికి, అధికారులకు అనేక దఫాలు వేడుకున్నా చెల్లించకుండా నిర్లక్ష్యం వహించడంతో, నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.దసరా పండుగ అక్టోబర్ 2న ఉన్న నేపథ్యంలో తమ కుటుంబ సభ్యులు పండగపూట పస్తులతో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అప్పులు చేసుకొని బండ్లలో పెట్రోల్ పోసుకొని డ్యూటీ చేస్తూ అవస్థలు పడుతున్నా యాజమాన్యం కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నేరుగా కార్మికుల ఖాతాలోకి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వేతనాలు చెల్లించాలని కోరినా రేపు,మాపు అనుకుంటూ వాయిదా లేస్తూ కార్మికుల ను నిరాశ, నిస్పృహలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు మధ్యాహ్నంలోపు యాజమాన్యం వేతనాల చెల్లించకపోతే సమ్మెకు దిగుతామని, గ్రామాలకు వాటర్ వెళ్లకుండా నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ మొగుళ్ళ గోపాల్, ఉపాధ్యక్షులు కూసు ఉప్పలయ్య, గంట రామకృష్ణ, చంద్రయ్య, సైదులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు రైల్వే ఉద్యోగికి రాష్ట్ర స్థాయి గౌరవం


## – ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీతగా దేవరాజు ఎలేందర్

ఆలేరు, మేజర్‌న్యూస్ : రైల్వే విభాగంలో తన అంకితభావం, సమయోచిత నిర్ణయాలు, క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రాణాలను కాపాడినందుకు ఆలేరు సెక్షన్‌కు చెందిన ట్రాక్ మెయింటెనర్ దేవరాజు ఎలేందర్ రాష్ట్రస్థాయి గౌరవం అందుకున్నారు. "ఉత్తమ ఉద్యోగి అవార్డు"ను ఆయన సికింద్రాబాద్‌లో డిఆర్ఎం /సికింద్రాబాద్ చేతుల మీదుగా స్వీకరించారు.ఎలేందర్ యాక్టింగ్ కీమాన్ 3గా విధులు నిర్వహిస్తున్న సమయంలో రైల్వే వెల్డ్ క్రాక్‌ను సకాలంలో గుర్తించి,వెంటనే అధికారులకు తెలియజేయడం ద్వారా పెద్ద ప్రమాదాన్ని తప్పించారు.గత ఆగస్టు నెలలో జరగబోయే ప్రమాదాన్ని నివారించిన ఆయన తక్షణ చర్య రైల్వే విభాగం దృష్టిని ఆకర్షించింది.ఆయన చూపిన అప్రమత్తత,విధి నిబద్ధతను గుర్తిస్తూ ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది.ప్రస్తుతం ఎలేందర్ రైల్వే కార్మికుల గుర్తింపు పొందిన సంఘం (సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్)లిలో ఆలేరు స్టేషన్ బ్రాంచ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు, విధుల్లో అంకితభావం కనబరిచిన ఆయనకు సహచరులు, అధికారులు అభినందనలు తెలియజేశారు.ప్రాణాలు కాపాడిన చర్య గౌరవం అందించిన రైల్వే ఈ అవార్డు తనకు మాత్రమే కాకుండా మొత్తం ఆలేరు రైల్వే సిబ్బందికి లభించిన గౌరవమని ఎలేందర్ తెలిపారు.భవిష్యత్తులోనూ ఇలాంటి అప్రమత్తతతో రైలు ప్రయాణికుల భద్రత కోసం మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# కనకదుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు





కోదాడ, మేజర్‌న్యూస్ : దేవి శరన్నవరాత్రుల వేడుకలు ముగిశా యి. చివరి రోజు అమ్మవారు కనక దుర్గాదేవిగా భక్తులకు దర్శనమి చ్చింది. చివరి రోజు కారంతో భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దర్శించుకునేందుకు పలు మండ పాల వద్దకు తరలివచ్చారు. ముఖ్యంగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. నయా నగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద చివరి రోజు జరిగిన హెూమంలో పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి మంగమణి దంపతులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా




విద్యానగర్లోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో మంగళవారం 9వ రోజున దుర్గాదేవి అలంకారం అమ్మవారికి త్రికాల పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రత్యేకించి వేద పండితులచే చండీ హెూమం విశేషంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ అధ్యక్ష కార్యదర్శులు కేవీల్ అండ్ మూర్తి పులి కృష్ణమూర్తి శర్మ తెలియజేశారు.

మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల దుర్గామాత అమ్మవారి నవరా



త్రి ఉత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీ దుర్గామాత మండపం వద్ద మంగళవారం భక్తులు విఘ్నేశ్వర హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు బంటు లక్ష్మయ్య,బంటు సత్యనారాయణ, పోడేటి నాగరాజు, ఇటికాల నాగరాజు, కోల రామ్ చరణ్, గుండగాని వేణు,ఇటికాల గోపి,రేసు మణికంఠ, గోపగాని శివ,గ్రామ భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







**నూతనకల్ :** ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా బజరంగ్ దళ్ యూత్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా మాత అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మీర్ సికిందర్, మాజీ సర్పంచ్ లింగాల పద్మారాములు గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ పసుల రవి యాదవ్, అవిలయ్య, అంజిబాబు, బండపల్లి మహేష్, పాల్వాయి శ్రీను, ఎన్ఎస్‌యుఐ అశోక్, బజరంగ్ దళ్ యూత్ కమిటీ, లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** మండల పరిధిలోని అరూర్ గ్రామం బీసీ కాలనీలో శ్రీ దుర్గా దేవి



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి దంపతులు శ్రీ దుర్గా మాత పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు ప్రజల అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులకు పూజా సామాగ్రి కోసం పదకొండు వేల పదకొండు రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, నాయకులు బండారు చిన్న నరసింహారెడ్డి, ఎలిమినేటి పెంటయ్య, లోతుకుంట రాములు, లక్ష్మణ్, బైకాని మల్లేశం, చిలకమర్రి బ్రహ్మచారి, యాదయ్య, మల్లేశం, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరి కొండ :** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట అనుబంధ



ఆలయమైన పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా తొమ్మిదవ రోజు శ్రీ దుర్గ దేవీగా భక్తులకు దర్శనం, మంగళవారం రోజు ఉదయం ప్రాతఃకాల పూజ అర్చనలు, పారాయణాలు, శ్రీదేవీ మూల మంత్ర జపం, ఉదయం 9 గంటల నుండి 11:30 వరకు దుర్గాష్టమి సందర్భంగా చండీ హెూమం మధ్యాహ్నం శ్రీదేవీ చతుషష్టి ఉపచార పూజ, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వినియోగం జరిగినాయి. సాయంకాలం నవావరణ పూజ, చతుషష్టి ఉపచార పూజ, సహస్రనామార్చనలు, సువాసిని పూజ, మంత్రపుష్పములు, తీర్థప్రసాద వినియోగం జరిగినాయి. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అర్చకులు, పురోహితులు, అధికారులు పాల్గొన్నారు.

**చండూరు :** మున్సిపాలిటీ హనుమాన్‌నగర్‌లో హనుమాన్ యూత్ అసోసియేషన్



ఆధ్వర్యంలో చతుర్థ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ కనకదుర్గాదేవి అలంకారంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న చండూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు, ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు నల్ల సత్యనారాయణ గౌడ్, యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కొలుగూరి రాంగోపాల్ సాగర్, ధనరాజ్ యాదవ్ దోటి కిరణ్ యాదవ్, పాలకూరి ప్రవీణ్ కుమార్, నల్ల సాయికుమార్ గౌడ్, బేత వెంకన్న యాదవ్ నల్ల లింగస్వామి, మోగుదాల శివరాం, గంట నాగేంద్ర, నాగరాజు శివ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**– సిఐ చరమందరాజు**





హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః ఆనవాయితీగా వస్తున్న తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిఐ చరమందరాజు అన్నారు. సోమవారం రాత్రి స్థానిక టీచర్స్ కాలనీలో టీచర్స్‌కాలనీ యూత్ ఆధ్వర్యంలో నియోజక వర్గస్థాయిలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఆయన ప్రార ంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరొక్క పూలతో 9 రోజుల పాటు మహిళలు బతుకమ్మలను పేర్చి బతుక మ్మ పాటలతో, కోలాటాల నృత్యాలతో వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకర మన్నారు. అనంతరం సిఐ చరమందరాజును టీచర్స్‌కాలనీ యూత్ సభ్యులు, మహిళలు శాలువాతో సన్మానించారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో పలువురు మహిళలు అందంగా అలంకరించిన బతుకమ్మలను ఎంపిక చేసి వారికి టీచర్స్ కాలనీ యూత్ సభ్యులు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో టీచర్స్ కాలనీ యూత్ కమిటీ అధ్యక్షులు ఇలవాల గోపినాథ్‌రెడ్డి, చిచ్చుల శరత్, బెల్లంకొండ వికాస్, కొండా సాయిచరణ్, బెల్లంకొండ అవినాష్, నరేష్ పాల్గొన్నారు.

# మహిళలకు బహుమతుల అందచేత

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మున్సిపాలిటి పరిధిలోని 14వ వార్డులో, రామాపురం కొట్లగడ్డలో సోమవారం రాత్రి నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఆకర్షణీయంగా బతుకమ్మలను పేర్చుకొని వచ్చిన మహిళలకు జన సేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సరికొప్పుల నాగేశ్వరరావు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసునాయుడు, సాయిచరణ్, కొమ్మరాజు శ్రీను, చందు, అంజి, ఆరూరి నాగేశ్వర రావు, మధు, జనసైనికులు పాల్గొన్నారు.



# పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం... మరెక్కడా లభించదు...

## గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు

## నిరుపేదల పక్షపాతి గాంధీజీ ఫౌండేషన్





చండూరు, మేజర్‌న్యూస్ : రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం మంగళవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 22వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని, పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి ఎక్కడ లభించదని అన్నారు. మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కోడి ప్రీతి, కోడి శృతి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డులో విద్యుత్ స్తంభాలు, దీపాల ఏర్పాటు

## ఎమ్మెల్యే ఐలయ్యకు కృతజ్ఞతలు



ఆలేరు, మేజర్‌న్యూస్ : గత 10 సంవత్సరాలుగా ఆలేరు రెండవ 2వ వార్డులో విద్యుత్ స్తంభాలు లేకపోవడం, దీపాల వెలుతురు అందకపోవడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని అడవి ప్రాంతంలో చీకటి కారణంగా విషజీవులు తిరుగుతుండటంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎన్నిసార్లు అధికారులను కోరినా పట్టించుకోలేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తక్షణమే చర్యలు తీసుకున్నారు.వార్డులో విద్యుత్ స్తంభాలు,సరిపడా వైర్లు,విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి కాలనీ మొత్తానికి వెలుగు నింపారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూసిన సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎం.ఏ. ఎజాజ్,7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాసుల భాస్కర్, గడ్డమీది సాయినాథ్,మొరిగాడి సాయిరాం,కాలనీవాసులు పాల్గొన్నారు.

## జమ్మాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న

# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్




భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని జమ్మాపూరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సందర్శించి కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ. ఇండ్ల నిర్మాణాల పనులు వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ 2025



ఆలేరు, మేజర్‌న్యూస్ : మేరా యువభారత్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛ భారత్ స్వచ్ఛ 2025 కార్యక్రమంలో భాగంగా ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ సౌజన్యంతో శనివారం స్థానిక ఆవరణలో మొక్కల నాటకం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మాజీ నాయకులు, గౌరవాధ్యక్షులు మంద సోమరాజు, తెలంగాణ రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ఎస్.టి.ఓ పరిధి ప్రధాన కార్యదర్శి పరిగల రాములు ప్రత్యేకంగా పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూల చంద్రకుమార్ కమాండర్, రాహుల్, తేజ, వంశీ, ఈశ్వర్, రవి, కిరణ్, యాదగిరి, దేవయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన నాయకులు మన పర్యావరణాన్ని రక్షించుకుంటేనే ప్రకృతి మనల్ని కాపాడుతుంది అని హితవు పలికారు. నేటి అసాధారణ వాతావరణ పరిస్థితులు మరియు మారుతున్న జీవన శైలులు పచ్చదనం అవసరాన్ని మరింతగా గుర్తు చేస్తున్నాయని పేర్కొన్నారు. పచ్చదనం, పరిశుభ్రత అనేవి ప్రతి ఒక్కరి జీవనంలో అంతర్భాగమని, సమాజం సహజ వాతావరణంలో కొనసాగాలంటే యువతరం ప్రకృతిని పునరుద్ధరించే బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లక్ష్యం సత్య భారత్, స్వచ్ఛతా హి సేవా 2025 విజయవంతం కావడానికి ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించాలని, పచ్చని పరిసరాలే భవిష్యత్ తరాలకు శాశ్వత సంపద అవుతాయని నేతలు హామీ ఇచ్చారు.

# క్షేత్రపాలకుడికి అభిషేకం నిర్వహిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయ స్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి.

కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి. భూమి లోపల ఉన్న ఈ అణుధార్మిక పదార్థం ఓసారి బయటకొస్తే సంభవించే ముప్పును ఎవ్వరూ ఆపలేరు. యురేనియం అనుభవాలను ప్రత్యక్షంగా చవిచూసిన ధనిక దేశాలు వాటి తవ్వకాల నుంచి క్రమంగా తప్పుకుంటున్నాయి. అగ్రరాజ్యం అమెరికా కూడా 1982 తర్వాత ఈ తవ్వకాలను దాదావు నిలిపేసింది. తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో పెద్దఎత్తున ఉద్యమాలూ సాగాయి. ఈ నేపథ్యంలో ధనిక దేశాలు యురేనియంతో నడుస్తున్న అణువిద్యుత్ కేంద్రాలను మూసేశాయి. అభివృ్ాఎద్ధి చెందుతున్న దేశాల్లో దాని వినియోగం పెంచడం ద్వారా తమ అవసరాలు తీర్చుకోవాలని భావిస్తున్నారు. బహుళజాతి సంస్థలు, బడాకార్పొరేట్ల సేవలో తరిస్తున్న మన పాలకులు అందుకు జీ హుజూర్ అంటున్నారు. మన ప్రజలను బలిపశువులను చేసి మరీ దేశ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు. ఇందులో మోడీ ముందున్నారు. ఆ విధానాల దుష్ఫలితాలు మనం అనుభవిస్తూనే ఉన్నాం. కేంద్రం నియంత పాలనకు బోలెడు సాక్ష్యాలు మన కండ్లముందే ఉన్నాయి. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేసిన తీరు దేశ ప్రజలకు తెలుసు. ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయం.

## చొల్లేరు గ్రామంలో పల్లె దవాఖానను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో పల్లె దవాఖానను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం ఆకస్మిక తనిఖీలో భాగంగా పల్లె దవాఖానకు కలెక్టర్ వెళ్ల డం జరిగింది. వెళ్లిన సమయంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో ఎంఎల్ ఎచ్‌పికి జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేసినారు.

## మహిళలకు చీరల పంపిణీ

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మున్సిపాలిటి పరిధిలోని ఏడవ వార్డులోని గంగమ్మ దేవాలయం వద్ద సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఐఎన్‌టియూసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొని మహిళలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలతో కలసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వేముల నాగేంద్రబాబు, రమేష్,నరాల నరేందర్,నాగరాజు,అనిల్, భాస్కర్, ముకుందా, ఉపేందర్, నరేందర్, శ్రీనివాస్, రామారావు,నరేందర్,కృష్ణవేణి, శ్రావణి, కళ్యాణి పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న చికోటి ప్రవీణ్ కుమార్



రాజపేట, మేజర్‌న్యూస్ : దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మండలంలోని చల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని మంగళవారం సాయంత్రం బీజేపీ రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్ కుమార్, సామాజిక వేత్త జెల్ల పరమేష్ గౌడ్ తో కలసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాతకమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన చండీరాణి



గుండాల,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివోగా చండీరాణి మంగళవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ప్రజలందరూ సహకరించాలన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగ వంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏఏ దశలలో ఉన్నాయని తెలుసుకున్నారు. లబ్ధిదా రులు అందరూ త్వరగా ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాంసాహారం విక్రయించరాదు

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః అక్టోబర్ 2వ తేదీన మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని చికెన్, మటన్, చేపల విక్రయదారులు దుకాణాల యందు మాంసాహారం విక్రయించరాదని మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటలో తెలిపారు.ఎవరైనా ఆదేశాలు ఉల్లంఘించినట్లయితే దుకాణాల ట్రైడ్ లైసెన్స్ రద్దు చేసి పురపాలక చట్టం -2019 ప్రకారం చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో దుర్గాష్టమి వ్రతం

### - దుర్గాష్టమి ప్రాధాన్యత-విశిష్టత



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రతినెలా దుర్గాష్టమి వస్తుంది. కానీ ఆశ్వయుజ మాసంలో వచ్చే శుక్లపక్ష అష్టమి దుర్గా దేవి అమ్మవారికి పరమ ప్రీతికరమైన రోజు. దీనినే మహాష్టమి లేదా మహా దుర్గాష్టమి అని కూడా పిలుస్తారు. ఈసారి ఈ దుర్గాష్టమి పండుగ సెప్టెంబర్ 30న జరుపుకోనున్నారు. 9 రోజుల పాటు జరిగే దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అష్టమి రోజు దుర్గాష్టమి పర్వదినంగా ఆచరిస్తారు. అలాగే..చాలా మంది ఈరోజున దుర్గా దేవి అనుగ్రహం కోసం దుర్గాష్టమి వ్రతం ఆచరిస్తారు.ఆయుధ పూజ నిర్వహిస్తారు.ఈ దుర్గాష్టమి రోజు భక్తిశ్రద్ధలతో ఆచరించే ఆరాధనలు,పూజలు అమ్మవారికి ప్రీతికరమైనవి,అత్యంత పవిత్రమైన దుర్గాష్టమి రోజు చాలా మంది కన్యా పూజ లేదా కుమారి పూజను ఆచరిస్తారు.శుభకరమని నమ్ముతారు.దసరా నవరాత్రుల్లో అత్యంత విశిష్టమైన రోజుగా, అపారమైన శక్తులకు ప్రతీకగా దుర్గాష్టమి పర్వదినాన్ని ఆచరిస్తారు. ఈరోజున పూజించే అమ్మవారి రూపం మహిషాసురమర్ధిని.అంటే మహిషాసురుడిని సంహరించిన దుర్గాదేవి అని అర్థం.ఇక దుర్గాష్టమి రోజు ఆచరించే దుర్గాష్టమి కథ విషయాని కొస్తే.. పూర్వం రంభుడు అనే రాక్షస రాజు ఉండేవాడు. అతడు మహిషి (గేదె)రూపంలో ఉన్న రాక్షసిని మోహించి వివాహం చేసుకుంటాడు.వారికి జన్మించినవాడే ఈ మహిషాసురుడు.గేదె తల, మనిషి మొండెం కలిగిన ఈ రాక్షసుడు అపారమైన శక్తియుక్తులతో లోకాలను జయించాలనే కోరికతో బ్రహ్మదేవుడి కోసం కఠోర తపస్సు చేస్తాడు. మహిషాసురుడి తపస్సుకు మెచ్చిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై మీరు కోరిన వరం ఇస్తానని హామీ ఇస్తారు.అప్పుడు మహిషాసురుడు'నాకు పురుషులు లేదా దేవతల చేతిలో మరణం లేకుండా వరం ఇవ్వండి' అని కోరుతాడు.వెంటనే బ్రహ్మ ఆ వరాన్ని ఇచ్చాడు.వరం పొందిన తర్వాత మహిషాసురుడు అహంకారంతో దేవలోకాన్ని ఆక్రమించాడు.దేవతలందరినీ నానారకాలుగాఇబ్బందిపెడుతుంటాడు. మహిషాసురుడి అరాచకాలను తట్టుకోలేని దేవతలు త్రిమూర్తులకు మొరపెట్టుకుంటారు. అప్పుడు త్రిమూర్తులు,దేవతలు అందరూ బాగా మథనం చేసిన తర్వాత శక్తి,తేజస్సుతో ఒక దివ్య శక్తి ఉద్భవిస్తుంది.అనంతమైన తేజస్సుతో,అపారమైన సౌందర్యంతో ఆవిర్భవించిన ఆ శక్తే దుర్గా దేవి.దివ్యశక్తులతో ఉద్భవించిన దుర్గాదేవికి మహిషారుసుడిని సంహరించడానికి, దేవతలందరు తమ తమ శక్తివంతమైన ఆయుధాలను సమర్పిస్తారు. అవేమిటంటే.. శివుడు-త్రిశూలం,విష్ణువు- సుదర్శన చక్రం, వరుణుడు-శంఖం,వాయుదేవుడు-బాణాలు, ధనుస్సు, ఇంద్రుడు-వజ్రాయుధం, హిమవంతుడు-సింహం ఇలా పది చేతుల్లో శక్తివంతమైన ఆయుధాలు ధరించి సింహ వాహనాన్ని అధిరోహించిన దుర్గాదేవి భయంకరమైన ఒక్క గర్జన చేసింది.ఆ గర్జనకు ముల్లోకాలు కంపించాయి.

**మహిషాసుర సంహారం**

దుర్గాదేవి గర్జన విన్న మహిషాసురుడు ఒక స్త్రీ తనపై యుద్ధానికి వచ్చిందని గర్వంగా భావించి ఆమె శక్తిని తక్కువ అంచనావేశాడు. తనఅనుచరులను, సేనలను, రాక్షస వీరులను దుర్గాదేవిపై యుద్ధానికి పంపిస్తాడు. దుర్గాదేవి అసామాన్య పోరాట పటిమతో ఒక్కొక్క రాక్షసుడిని సంహరిస్తూ వస్తుంది. చివరగా మహిషాసురుడే యుద్ధానికి వచ్చాడు.అతనికి ఉన్న మహిమల వల్ల గేదె, సింహం, మనిషి ఇలా రూపాలు మార్చుకుంటూ అమ్మవారిని కలవరపెట్టే ప్రయత్నం చేస్తాడు. కానీ దుర్గా దేవి దివ్యశక్తితో అతని ప్రతి మాయను ఛేదిస్తూ వస్తుంది. చివరిగా మహిషాసురుడు గేదె రూపంలో ఉన్నప్పుడు ఆ రూపం నుంచి మనిషి రూపంలో బయటకు వచ్చే ప్రయత్నం చేస్తున్నప్పుడు దుర్గాదేవి త్రిశూలాన్ని అతని గుండెలపై దింపి, శిరస్సును ఖండిస్తుంది. అంతటితో ఆ రాక్షసుడి పీడ విరగడవుతుంది.దీంతో లోకంలో శాంతి నెలకొంటుంది.అలాగే మహిషాసురుడిపై దుర్గాదేవి విజయం సాధించిన రోజునే దుర్గాష్టమిగా జరుపుకుంటారు. ఈ సంవత్సరం దుర్గా అష్టమి చాలా పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఈ రోజున మేష రాశి నుంచి మీన రాశి వరకు మొత్తం12 రాశుల వారు శుభ ఫలితాలను పొందుతారు. అయితే కొన్ని పరిహారాలను చేయడం వల్ల అమ్మ రెట్టింపు అనుగ్రహాన్ని ఇస్తుంది.ఈ రోజు దుర్గాదేవి చీకటి,అహంకారంపై సాధించిన విజయాన్ని సూచిస్తుంది.ఈసారి చంద్రుడు బృహస్పతి రాశి..ధనుస్సు రాశిలో ఉంటాడు.దీంతో ఈ ఏడాది దుర్గా అష్టమి రోజున ఆధ్యాత్మిక జ్ఞానం,విశ్వాసం, భావోద్వేగ ధైర్యాన్ని పెంచుతుంది.ఈ దుర్గాష్టమి రోజున ప్రతి రాశిపై దుర్గమ్మ ఆశీస్సులు ఉంటాయి.రాశి ప్రకారం కొన్ని పరిహారాలు చేయడం శుభప్రదం.దుర్గాష్టమి రోజున ధనుస్సు రాశిలో చంద్రుని స్థానం దుర్గాదేవి శక్తిని,బృహస్పతి జ్ఞానాన్ని ఏకం చేస్తుంది.ఈ పవిత్ర సంగమం ప్రతి ఒక్కరూ ధైర్యంతో జీవించడం,సత్యాన్ని స్వీకరించడం,భయాన్ని విడిచిపెట్టడం నేర్పే వాతావరణాన్ని సృష్టిస్తుంది.ఈ రోజు వృత్తి ఉద్యోగాల్లో స్థిరపడినవారు అస్త్ర పూజ చేస్తారు.తమ వృత్తికి సంబంధించిన సామగ్రిని, ముఖ్యమైన పరికరాలను అమ్మవారి ఎదుట ఉంచి పూజ చేస్తారు.పాండవులు అరణ్యవాసం ముగించి, అజ్ఞాతవాసానికి వెళ్తూ జమ్మిచెట్టు కొమ్మల మధ్య తమ ఆయుధాలను దాచివెళ్లారు. తిరిగి వచ్చిన తర్వాత అర్జునుడు జమ్మిచెట్టుపై దాచిన ఆయుధాలను తీసి,పూజించి, ఉత్తర గోగ్రహణ యుద్ధం చేశాడు. శత్రువులను జయించి విజయుడయ్యాడు.ఆయుధాలకు రక్షణ కల్పించిన జమ్మిచెట్టు పవిత్రతను సంతరించుకుంది. కనుకనే ఇప్పటికీ జమ్మిచెట్టుకు భక్తిగా పూజలు చేస్తారు. కాళీ అమ్మవారి నుదిటి భాగం నుంచి దుర్గ ఉద్భవించిందని కొందరు చెబుతారు. అందుకే కనకదుర్గను కాళీ,చండీ,రక్తబీజగా కొలుస్తారు. మహాష్టమి నాడు 64 యోగినులను,దుర్గాదేవి రూపాలైన అష్ట నాయిక లను అర్చిస్తారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో బ్రాహ్మణి,మహేశ్వరి, కామేశ్వరి, వైష్ణవి, వరాహి, నార్సింగి, ఇంద్రాణి, చాముండి అనే ఎనిమిది శక్తి రూపాలను కొలుస్తారు. వృత్తి, ఉద్యోగాలలో ఉండేవారు తమ సామగ్రిని, ఆయుధా లను అమ్మవారి దగ్గరుంచిపూజిస్తారు."లోహుడు" అనే రాక్షసుడిని దుర్గాదేవి వధిస్తే లోహం పుట్టిందని, అందుకే ఈ రోజు లోహపరికరాలని పూజిస్తారని చెబుతారు.

***దుర్గ అంటే దుర్గమైనది దుర్గ, దుర్గతులను తొలిగించేది దుర్గ***
***దుర్గతిని దూరం చేసి సద్గతిని ఇచ్చే తల్లి కనకదుర్గ***

లలితా సహస్రనామంలో అమ్మవారికి 'సద్గతి ప్రదా'అనే నామం ఉంటుంది.దుర్గ అనే నామం. గత జన్మ వాసనలను పూర్తిగా తుడిచేసి దుర్గుణాలను సద్గుణాలుగా మారుస్తుందని, సంతోషాన్నిస్తుందని చెబుతారు. దుర్గాదేవి ఆరాధన వల్ల దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షస బాధలుండవు. మొదటి 3 రోజులు దుర్గారూపం-అరిషడ్వర్గాలను జయించేందుకు 4,5,6 రోజులు లక్ష్మీ రూపం-ఐశ్వర్యం కోసం చివరి మూడు రోజులు సరస్వతీ రూపం-జ్ఞాన సముపార్జన.